





నర్సంపేటలో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి, నర్సంపేటలో ప్రచారానికి వచ్చిన ప్రజలు, ఎమ్మెల్యేను గజమాలతో సన్మానిస్తున్న ప్రజలు

# కాంగ్రెస్.. కరోనా కంటే డేంజర్

- వ్యవసాయానికి 3 గంటల కరెంట్ చాలట?
- పదేళ్లుగా 24 గంటల విద్యుత్ అందిస్తున్న సీఎం కేసీఆర్
- అభివృద్ధి పనులను ఆపేసిన కాంగ్రెస్ అభ్యర్థి
- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి
- నర్సంపేటలో హోరెత్తిన ప్రచారం
- అడుగడుగునా పెద్దికి ఘన స్వాగతం



నర్సంపేటరూరల్: గురిజాల నుంచి కార్యకర్తలను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పెద్ది

నర్సంపేట, నవంబర్ 23: కాంగ్రెస్ పార్టీ కరోనా వైరస్ కంటే ప్రమాదకరమని, దాన్ని దరిదాపుల్లోకి కూడా రానివ్వొద్దని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. నర్సంపేటలోని 9, 10, 11, 12, 21, 20, 23, 24 వార్డుల్లో గురువారం ఆయన పార్టీ నాయకులతో కలిసి ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహించారు. కరోనాను మందుతో పారదోలామని, డేంజర్ అయిన కాంగ్రెస్‌ను దరిచేరనివ్వొద్దని పెద్ది కోరారు. కాంగ్రెస్ స్కాముల పార్టీ అని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే మళ్లీ తెలంగాణలో చిమ్మచీకట్లు అలుముకుంటాయన్నారు. కాంగ్రెస్ నేతలు వ్యవసాయానికి మూడు గంటల కరెంటు చాలంటున్నారని, ఆ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో కరెంటు పరిస్థితి ఎలా ఉంటుందో ప్రజలు అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతుబంధు కూడా ఇవ్వమని ఇప్పుడే చెబుతున్నారని, తెలంగాణలో పదేళ్లుగా 24 గంటల కరెంటు ఇస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. హస్తం పార్టీకే గ్యారెంటీ లేదని, ఇక పథకాల హామీలను ప్రజలు ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. ప్రజలు అర్థం చేసుకుని అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్, సీఎం కేసీఆర్‌కు అండగా నిలవాలని కోరారు. నర్సంపేటలో కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థి మాదన్నపేట ట్యాంక్‌బండ్‌ను ఏర్పాటు చేయడానికి నిధులు తెస్తే పనులు అసంపూర్తిగా మధ్యలేనే వదిలేశాడని విమర్శించారు. నర్సంపేటలో జిల్లా ఆస్పత్రి పూర్తి అయిన తర్వాత 14 వందల ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలను నర్సంపేట ప్రాంతంలోని వారితోనే నింపుతానని హామీ ఇచ్చారు. నర్సంపేటలో అభివృద్ధి పనులు చేస్తుంటే.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి దగ్గర వారే కోర్టులకు వెళ్లి స్టేలు తెచ్చి పనులు ఆపించారని తెలిపారు. కార్యక్రమాల్లో రాయిడి రవీందర్‌రెడ్డి, నల్లా మనోహర్‌రెడ్డి, నాగెల్లి వెంకటనారాయణగౌడ్, డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, బండి రమేశ్, బండి సందీప్, కౌన్సిలర్లు రాయిడి కీర్తి దుష్యంత్‌రెడ్డి, నాగిశెట్టి పద్మా ప్రసాద్, గంప సునీతా రఘునాథ్, పాషా, దార్ల రమాదేవి, బండి ప్రవీణ్, బానాల ఇందిర పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

నర్సంపేటరూరల్: బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. గురిజాలలో కాంగ్రెస్, టీడీపీకి చెందిన పలువురు కార్యకర్తలు పెద్ది సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కత్తి మల్లయ్య, కందుల వెంకటేశ్వర్లు, కోండ్ర సాంబశివుడు, పాదిల సాంబయ్య, డ్యాక రవితోపాటు మరికొంత మంది మందికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, సర్పంచ్ గొడిశాల మమత-సదానందంగౌడ్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు అల్లి రవి, పత్రి కుమారస్వామి, అన్న రాజమల్లు, రాజ్‌కుమార్, రవి, రాజు పాల్గొన్నారు.

### అభివృద్ధి చేశా... ఆశీర్వదించండి

నర్సంపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, మళ్లీ తనను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కోరారు. గురువారం సాయంత్రం లక్నేపల్లిలోని బాలాజీ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యావంతుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పెద్ది మాట్లాడుతూ తాను డెవలప్‌మెంట్ విజన్ ఉన్న నాయకుడనని, మేధావులు ఆశీర్వదించాలని కోరారు. నర్సంపేటను విద్యా, వైద్య రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత తనకే దక్కుతుందన్నారు. మేధావులు ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 450 పడకల ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో మరో మూడు నెలల్లో వైద్య సేవలు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయన్నారు. కార్యక్రమంలో బిట్స్ చైర్మన్ డాక్టర్ ఎ.రాజేంద్రప్రసాద్ రెడ్డి, ట్రెజరర్ డాక్టర్ వనజ, వివిధ కళాశాలల చైర్మన్లు గోగుల ప్రభాకర్‌రెడ్డి, జీజుల సాగర్, ప్రిన్సిపాళ్లు డాక్టర్ వీఎస్ హరిహరన్, మోర్తాల రాంరాజ్, బిట్స్ సెక్రటరీ డాక్టర్ జి.రాజేశ్వర్‌రెడ్డి, ఏవో సలేంద్ర సురేశ్ పాల్గొన్నారు.

## వాసవీమాత ఆలయంలో ప్రత్యేక నోములు

పోచమ్మమైదాన్, నవంబర్ 23: ములుగురోడ్డులోని వాసవీమాత ఆలయంలో భక్తులు గురువారం ప్రత్యేక నోములు నిర్వహించారు. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని ప్రతి సోమవారం జరుగనున్న సత్యనారాయణస్వామి వ్రతాలతోపాటు నోములు చేసుకున్నారు. ఈ సందర్భంగా స్ఫటిక లింగానికి భక్తిశ్రద్ధలతో భక్తులు అభిషేకం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు తాటికొండ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి అంచూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- బీఆర్ఎస్ పాలనలోనే ఇంటింటికీ సంక్షేమ ఫలాలు
- సీఎం కేసీఆర్ సహకారంతో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు
- బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

దేవరుప్పుల, నవంబర్ 23: గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేశామని, ఈ ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి ప్రజలను కోరారు. గురువారం మండలంలోని రామరాజుపల్లి, నీర్మాల, సింగరాజుపల్లి, చౌడూరు, మాదాపురం, ధర్మగడ్డ తండా, ధరావత్ తండా, పెదమడూరు, సీతారాంపురం గ్రామాల్లో ఆయన రోడ్ షోలు నిర్వహించారు. ఎర్రబెల్లి ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలువగా ఘన స్వాగతం పలికారు. దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ నాయకులు అహంకారంతో మాట్లాడుతున్నారని, వారు అధికారంలోకి వస్తే ధరణిని రద్దు చేస్తామంటున్నారని తెలిపారు. వ్యవసాయానికి 3 గంటలు కరెంట్ చాలని చెబుతున్న కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పాలన్నారు. సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులతో తాను ఘన విజయం సాధిస్తానన్నారు. మేకపోతు గాంభీర్యంతో రేవంత్‌రెడ్డి టీమ్ ఫోజులు కొడుతున్నదన్నారు. నా పై పోటీకి ఎవరూ ముందుకు రాకపోవడంతో అడ్రస్ లేని అమెరికా నుంచి వచ్చిన యువతిని బరిలో నిలిపారని ఎద్దేవా చేశారు. 'మీ దయన్న 40 ఏండ్ల నుంచి రాజకీయాల్లో ఉన్నడు.. అవినీతి నా ఇంటా వంటా లేదు. పాలకుర్తి ప్రజలు వరుసగా మూడు సార్లు గెలిపించారు.. ఈ సారి కూడా ఘన విజయం అందిస్తారు..' అని ఎర్రబెల్లి అన్నారు. ఒడిపోతే అమెరికాకు ఉడాయించే వారికి ఓటేసేంత అమాయకులు ఈ ప్రాంత ప్రజలు కాదన్నారు. సీఎం కేసీఆర్ మంజూరు చేసిన 10 వేల ఇండ్లను మళ్లీ గెలిచాక అడిగిన ప్రతి కుటుంబానికి మంజూరు చేస్తానని, సొంత స్థలాల్లో నిర్మించుకోండని ఆయన సూచించారు. గ్రామాల్లో సమస్యగా ఉన్న కోతులను పట్టి అడవుల్లో వదిలేసే కార్యక్రమాన్ని చేపట్టామని, దీనిని త్వరలోనూ పూర్తి చేయిస్తామన్నారు.



నీర్మాలలో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి

### గ్రామాల్లో ఎర్రబెల్లికి అపూర్వ స్వాగతం

ఎన్నికల ప్రచారానికి గ్రామాలకు వెళ్లిన ఎర్రబెల్లికి వేలాదిగా తరలివచ్చిన ప్రజలు నీరాజనాలు పలికారు. నీర్మాలలో వందలాది మంది రోడ్‌షోలో పాల్గొనగా గులాబీమయమైంది. బీఆర్ఎస్ యువత బైక్ ర్యాలీతో ఎర్రబెల్లికి స్వాగతం పలుకగా, మహిళలు కోలాటం, బతుకమ్మలు, బోనాలతో ఘన స్వాగతం పలికారు. సింగరాజుపల్లిని మండల కేంద్రం చేయాలని స్థానికులు కోరగా ఎర్రబెల్లి హామీ ఇచ్చారు.

## పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలి

వరంగల్, నవంబర్ 23: ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న అధికారులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. వరంగల్‌లోని ఎల్‌బీ కళాశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని గురువారం ఆమె సందర్శించారు. క్షేత్రస్థాయిలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ తీరును పరిశీలించారు. జిల్లా పరిధిలోని వరంగల్ తూర్పు, వర్ధన్నపేట నియోజకవర్గాల్లో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్, అధికారులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న అధికారులు, సిబ్బంది విధిగా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకొని ఓటు వేయాలని సూచించారు. కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ బాషా, అదనపు రిటర్నింగ్ అధికారి అనీసుర్ రషీద్, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఇక్బాల్ పాల్గొన్నారు.



పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి ప్రావీణ్య

**PUBLIC NOTICE**

Under the intructions of my client M/s. Shriram Finance Limited Wardhannapet Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Solthi Raju S/o Mallesham Resident of H.No. 1-8, 1-Ward Near Hanuman Temple Inavolu Village and Mandal of Warangal Dist. by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 5 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

All the house with open place bearing H.No. 3-92/1 admeasuring 80.25 Sq.yds or 67.10 Sq.mts situated at Inavolu Village and Mandal of Hanumakonda District, which is within the limits of Inole Grampanchayath and within the Registration District Warangal and Territorial Jurisdiction of Joint Sub-Registrar, Warangal fort and bounded by: East: CC Road, West: Open land of Gaddam Yekantham, North: Lane, South: H.No. 3-92, Gaddam Yadagiri.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HANAMKONDA, Warangal. Cell: 9849365117

**PUBLIC NOTICE**

Under the intructions of my client M/s. Shriram Finance Limited Warangal-2 Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Bodige Chittibabu S/o Yellagoud Resident of H.No. 1-77, Shapoor, Warangal & Minumula Bhaskar S/o Venkataiah Resident of H.No. 3-74, Mulkalagudem, Kondaparthy, Warangal by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 5 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

The part of Open plot No. 21 & 22 admeasuring 233.33 Sq.yds equivalent to 195.00 Sq.mts in Sy.No. 481 & 484 of Urus Revenue Village, Khila Warangal Mandal, and Warangal District within the limits of GWMC Village and SRO Warangal fort is bounded by East: 30fts Wide Road, West: Plot No. 23, North: Part Open plot No. 21 & 22, South: 15fts wide Road.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HANAMKONDA, Warangal. Cell: 9849365117

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా నా క్లయింటు M/s. Shriram Finance Ltd., Warangal-1 Branch వారు ఇచ్చిన బొగొట్టు ప్రకారం యావన్మందికి తెలుపునది ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్థి రిజిస్ట్రార్ తనఖా చేయించుకొని, శ్రీ/శ్రీమతి THANDA SRINIVASU, S/o. Late. T.KATTAIAH, గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకోన్నాము. కావున సదరు వ్యవహారముకు సంబంధించి, సదరు షెడ్యూలు స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లెయిములు, తనఖాలు, అగ్రిమెంట్సు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నాటి నుండి (4) నాలుగు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కాదు.

**SCHEDULE OF THE PROPERTY ALLOTTED TO FIRST PARTY T. SRINIVASU**

The House with Open Place Bearing G.P. H.No. 1-8, Corresponding its Greater Warangal Municipal Corporation H.No. 30-1-8 (Old), 30-1-9 (New) admeasuring 114.70 Sq.Yards, or 95.90 Sq.Mtrs., situated at Madikonda, Kazipet, Warangal City & (Urban) District, Which is within the limits of Greater Warangal Municipal Corporation, and within the Registration District, Warangal and in the Jurisdiction of the Jt.Sub. Registrar Warangal (Urban) and bounded by: Boundaries: East: H.No. 30-1-565 of T.Ilaiah, West: Property allotted to second Party T.Vijaya, North: Plot of Others, South: 20'-0" Road.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా నా క్లయింటు M/s. Shriram Finance Ltd., Warangal-1 Branch వారు ఇచ్చిన బొగొట్టు ప్రకారం యావన్మందికి తెలుపునది ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్థి రిజిస్ట్రార్ తనఖా చేయించుకొని, శ్రీ/శ్రీమతి MODEM SUNITHA, W/O. MODEM RAJU, గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకోన్నాము. కావున సదరు వ్యవహారముకు సంబంధించి, సదరు షెడ్యూలు స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లెయిములు, తనఖాలు, అగ్రిమెంట్సు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నాటి నుండి (4) నాలుగు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కాదు.

**SCHEDULE OF THE PROPERTY**

The Existing Residential House property with open place admeasuring to an extent of 267.00 Sq.Yards or 223.26 Sq.Mtrs., bearing G.P. House No. 2-39, situated at Lohitha Village, Sangem Mandal, Warangal District and is in the G.P. Limits of Lohitha, and within the Registration jurisdiction of District Registrar and Join Sub Registrar of Warangal Rural having boundaries: There is no Sy.No., East: House of A.Venkanna, West: B.T. Road, North: House of G.Raju, South: House A. Raju.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా నా క్లయింటు M/s. Shriram Finance Ltd., Warangal-1 Branch వారు ఇచ్చిన బొగొట్టు ప్రకారం యావన్మందికి తెలుపునది ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్థి రిజిస్ట్రార్ తనఖా చేయించుకొని, శ్రీ/శ్రీమతి BHASHIPAKA VASANTHA, W/o. BHASHIPAKA JANARDHAN, గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకోన్నాము. కావున సదరు వ్యవహారముకు సంబంధించి, సదరు షెడ్యూలు స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లెయిములు, తనఖాలు, అగ్రిమెంట్సు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నాటి నుండి (4) నాలుగు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కాదు.

**SCHEDULE OF THE PROPERTY**

The Existing R.C.C. Roof house with open place property bearing G.P. H.No. 5-93, admeasuring 124.44 Sq.yards equivalent to 104.04 Sq.Mtrs., situated at Gavicherla Village, Sangem Mandal, Warangal District, within the limits of Grampanchayath Board Gavicherla, within the Revenue and Registration District Warangal and it is in the Jurisdiction of Sub-Registrar, Warangal-Rural and bounded by the following boundaries: East: Road, West: Road, North: 12'-0" wide C.C. Road, South: H.No. 5-94 of Mettupalli Ramulu.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117